లక్ష్మీనరసింహుడికి వైభవంగా లక్ష పుష్పార్చన

లక్షపుష్పార్చన జరిపిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్5 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలో శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని లక్ష పుష్పార్చన పూజలు వైభవంగా జరిగాయి. స్వామి, అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో అర్చకులు, వేద పండితులు వివిధ రకాల పూలతో లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. స్వయంభూ ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదిక పై తీర్చిదిద్దారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవంలో అత్యంత వైభవంగా సాగింది. కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని కల్యాణాన్ని వీక్షించి తరించారు. ప్రధానాలయ ముఖ మండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణ పుష్పార్చన జరిపించారు. సాయంత్రం ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం నేత్ర పర్వంగా సాగింది. ఆలయం తిరువీధుల్లో ఊరేగింపు నిర్వహించిన అర్చకులు అద్దాల మండపంలో అధిష్ఠింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 12 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామి వారి ఖజానాకు రూ. 24,63,333 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

కారు అదుపు తప్పి పల్టీ.. మంటల్లో దగ్ధం

- ముగ్గురికి తీవ్ర గాయాలు

మంటల్లో దగ్ధమవుతున్న కారు

ఆలేరు రూరల్, ఏప్రిల్ 5 : కారు అదుపు తప్పి పల్టీ కొట్టడంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆలేరు మండలం కందిగడ్డ తండా సమీపంలో శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ గోపాల్‌పూర్‌కు చెందిన సోలేటి సుధాకర్‌రెడ్డి తన స్నేహితుడు మైలగాని కుమారస్వామి కారును తీసుకొని డ్రైవర్‌తో పాటు తన భార్య, మరో మహిళ కలిసి వరంగల్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. ఆలేరు మండలం కందిగడ్డతండా సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పి డివైడర్‌ను దాటి అవతలికి పల్టీ కొట్టింది. గుంతలో పడిపోగానే కారులో ఉన్న నలుగురిని స్థానికులు బయటికి తీశారు. అంతలోనే కారులో మంటలు చెలరేగి దగ్ధమైంది. కారు డ్రైవర్ వేణుతోపాటు మిగతా ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్‌కు తరలించారు. ప్రమాద సంఘటనపై కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటశ్రీను తెలిపారు.

రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీ

తాజ్‌పూర్‌లో ముస్లింలకు రంజాన్ సరుకుల కిట్‌ను అందిస్తున్న బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 5 : ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బీఆర్ఎస్ తాజ్‌పూర్ గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. రంజాన్ పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని తాజ్‌పూర్‌లో 100 ముస్లిం కుటుంబాలకు రంజాన్ నిత్యావసర సరుకుల కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఎస్‌కే యాకూబ్, ఎస్‌కే జహంగీర్, అహ్మద్, కరీం, షరీఫ్, రెహమాన్, రషీద్, వరిగంటి రమేశ్‌గౌడ్, రాంపల్లి అరుణ్‌కుమార్, పండుగ కిరణ్, సోమన నగేశ్, బామ్మారపు బాలరాజు, ర్యాకల నరసింహ, ఉడుత రాజు, బిట్కూరి లక్ష్మణ్, బాలరాజు, బాలయ్య, భిక్షపతి, విఠల్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మైలారంలో ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ సిబ్బంది

బొమ్మల రామారం, ఏప్రిల్5 : మండలంలోని మైలారం గ్రామంలో పీఏసీఎస్ బొమ్మలరామారం అధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు బుడుమ వెంకటేశ్, ఎనుగు మహిపాల్‌రెడ్డి, బుడుమ వెంకటేశ్, వెంకట్‌రెడ్డి, సింద్దాంకి లక్ష్మయ్య, రఘుపతి రెడ్డి, సురేందర్, పీఏసీఎస్ సిబ్బంది వీరస్వామి, బాలయ్య పాల్గొన్నారు.

రాజాపేట మండలంలో..

రాజాపేట, ఏప్రిల్ 5 : మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్లు పీఏసీఎస్ బ్యాంక్ సీఈఓ సిల్వేరు శేఖర్ తెలిపారు. మండలంలోని 17 గ్రామాల్లో రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది వల్లూరి శివరాములు, బిక్షపతి, యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

పల్లెగూడెంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బీబీనగర్, ఏప్రిల్ 5 : మండలంలోని పల్లెగూడెం, రుద్రవెల్లి గ్రామాల్లో సెయింట్ పాల్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్ నాచారం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా శుక్రవారం ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్న మందులు పంపిణ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు సవిన్ సౌధ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ క్యాంపును సందర్శించి ఎన్ఎస్ఎస్ వలంటీర్ల చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ప్రీతి, ఆర్తి, అర్చన, పూర్ణచందర్, ఆనంద్ ఐ ఇనిసిట్యూట్ డాక్టర్ రమ్య పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ స్థాపనకు భూమి పూజ

భూమి పూజ చేస్తున్న మండల గౌడ సంఘం నాయకులు

బొమ్మలరామారం : మండల కేంద్రంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు తుముకుంట బాలరాజ్ గౌడ్ అధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ స్థాపనకు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్, పోలగాని వెంకటేశ్ గౌడ్, బండి మహేశ్ గౌడ్, బాలరాజ్ గౌడ్, నవీన్, బైరగోని మహేశ్ గౌడ్, రాంపల్లి మహేశ్ గౌడ్, సుర్వి వెంకటేశ్ గౌడ్, కట్ట శ్రీకాంత్ గౌడ్, గోవింద్ గౌడ్, బొందయ్య గౌడ్ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొని జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు.

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 5 : భువనరి పట్టణంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్డీఓ అమరేందర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, కలెక్టర్ పరిపాలన అధికారి జగన్‌మోహన్‌ప్రసాద్, తాసీల్దార్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఏపీఎం కిరణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్ల చంద్రస్వామి, ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజ్, వివిధ సంఘాల నాయకులు శ్రీశైలం, బుచ్చయ్య, జ్ఞానేశ్వర్, దుర్గయ్య, సోమయ్య, సైదులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలగాని వెంకటేశ్ గౌడ్, మైలారం రామకృష్ణ, బండి మహేశ్ గౌడ్, ఊట్ల రవి మైలారం జంగయ్య, మందాల రామస్వామి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు దుబ్బ రామకృష్ణ, దుబ్బ దానయ్య, పలేర్ల రాంచంద్రం, సాయిని యాదగిరి, జానకిరాములు, సలిగంజి బిక్షపతి, కందుల అంజయ్య, శ్రీనివాస్, రాపోలు పవన్, లింగస్వామి, భిక్షపతి, సహదేవ్, మత్స్యగిరి, బాలరాజ్, రమేశ్, నల్ల రాములు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో నిర్వహించిన వేడుకల్లో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాస రావు, బోయ దేవేందర్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గుండాల : మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జయంతి కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఎండీ. షర్ఫొద్దీన్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ ఖలీల్, ఎంపీటీసీ నరేశ్, ఏలూరి రాంరెడ్డి, ఇమ్మడి ధశరథ, పొడిశెట్టి వెంకన్న, కారుపోతుల సాయి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పూల మాల వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ సిబ్బంది నర్సింహాచారి, జంగ నాగరాజు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బహుజన ప్రజాశక్తి, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, బీపీఎస్ పట్టణ అధ్యక్షుడు భరతభూషణ్, ప్రతినిధులు చింత కింది రమేశ్, డబ్బికార్ ప్రేమ్‌కుమార్, కుక్క భిక్షపతి, కోట రామచంద్రారెడ్డి, ముశం మధు, శ్రీను, పోతగల దానయ్య, పెద్దల యాదయ్య, పోతగల బాబు, పెద్దల నాగేశ్, కొమ్ము సంతోష్ పాల్గొన్నారు.


భువనగిరిలో బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, అధికారులు

మోత్కూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్


రామన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్యాలయ సిబ్బంది

భూదాన్ పోచంపల్లిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

యువత ప్రామాణిక లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలి

- ప్రముఖ సైకాలజిస్ట్ ఎంఏ కరీం

స్వామి రామానంద గ్రామీణ సంస్థలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సైకాలజిస్ట్ ఎంఏ కరీం

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 5 : యువతీ యువకులు వ్యక్తిగత జీవితంలో నిర్దిష్ట ప్రామాణిక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ సైకాలజిస్ట్ ఎంఏ కరీం అన్నారు. మండలంలోని జలాల్ పూర్ గ్రామం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో శుక్రవారం మానసిక శక్తిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. లక్ష సాధనలో ప్రామాణిక లక్ష్యాన్ని ఏర్పరచుకునే విధానాలు, అవరోధాలను అధిగమించే పద్ధతులను డెమో రూపంలో ప్రదర్శించారు. జీవితంలో ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా కుంగిపోద్దన్నారు. ఆత్మవిశ్వాసంతో మానసిక అవరోధాలను అధిగమించేందుకు ఆటో సజిషన్ టెక్నిక్ 21 పద్ధతి ద్వారా అంతర్గత శక్తి సామర్థ్యాలు బలపరుచుకునే విధానాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ అంతర్జాతీయ స్థాయి మెజీషియన్ రామకృష్ణ మ్యాజిక్ షో అందరినీ ఆకట్టుకున్నది. స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్. సాయి లక్ష్మి, ఫ్యాకల్టీ వసంతరాణి, లలితారాణి, శైలజ, టి.శ్రీనివాస్, దీప్తి, రాంకిశోర్, ఎన్.శ్రీనివాస్‌రావు, వి.వెంకటేశ్వర్లు, స్వామి, అలీ, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సులు ఆపాలని ఆందోళన

కొండగడప వద్ద బస్సులను నిలుపాలని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మోత్కూరు, ఏప్రిల్ 5 : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపలో ఆర్టీసీ బస్సులను ఆపాలని ఆ గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. శనివారం గ్రామంలోని రోడ్డుపై కూర్చొని రస్తారోకో నిర్వహించారు. అనంతరం తొర్రూర్ బస్సు డిపో మేనేజర్‌కు వినతి పత్రం అంద చేశారు. గతంలో ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు నిలిపేవారని గ్రామస్తులు తెలిపారు. ఉచిత బస్సులను అమల్లోకి తీసుకొచ్చినప్పటినుంచి బస్సులను ఆపడం లేదని చెప్పారు. మున్సిపల్ కౌన్సిలర్లు లెంకల సుజాత, ఎర్రవెల్లి మల్లమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రావి నారాయణ రెడ్డి విగ్రహ తయారు ఏర్పాట్ల పరిశీలన

హైదరాబాద్‌లో రావి నారాయణరెడ్డి నమూనా విగ్రహాన్ని పరిశీలిస్తున్న రావి నారాయణరెడ్డి సేవా సంస్థ ప్రతినిధులు

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 5 : హైదరాబాదులో రూపుదిద్దుకుంటున్న రావి నారాయణరెడ్డి విగ్రహ ఏర్పాటు పనులను రావి నారాయణరెడ్డి సేవా సంస్థ ప్రతినిధులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటు, నమూనాకు సంబంధించిన పలు మార్పులపై తయారీదారులకు దిశా నిర్దేశం చేశారు. రావి నారాయణరెడ్డి సేవా సంస్థ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విరాళాల ద్వారా సమకూర్చుకున్న నిధులతో, భారతదేశంలో మొట్ట మొదటి కాంస్య విగ్రహం బొల్లేపల్లిలో ఏర్పాటు దిశగా పనులు సాగుతున్నాయన్నారు. విగ్రహ తయారీని సందర్శించిన వారిలో సంస్థ ముఖ్య సలహాదారుడు భువనగిరి సత్యనారాయణ, నమూనా చిత్రాన్ని గీసిన భువనగిరి జ్యోత్స్న తదితరులున్నారు.

తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌సుందర్

పల్లెపహాడ్‌లో తాగునీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌సుందర్

తుర్కపల్లి, ఏప్రిల్5 : గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి జింకల శ్యామ్ సుందర్ అన్నారు. మండలంలోని పల్లెపహాడ్, ధర్మారం, పెద్దతండా, కర్షలగుట్ట తండా గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శించారు. వేసవిని దృష్టిలో ఉంచుకోని నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామ సమీపంలోని వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకునేందుకు ముందస్తుగా రైతులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న బోర్లను మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ సాయి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 5 : మండలంలోని పిలాయిపల్లి నుంచి పెద్దగూడెం జూలూరు వరకు అధ్వానంగా ఉన్న రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ పోచంపల్లి మండల నాయకులు శుక్రవారం హైదరాబాదులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించారు. కాంట్రాక్టర్ త్వరలో పనులు ప్రారంభించాలని ఆదేశించామని, పాత బిల్లులను వెంటనే విడుదల చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, నాయకులు ఫకీరు మల్లారెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, గట్టు రామ్ రెడ్డి, బొబ్బల బాలకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

అఖిల భారత పద్మశాలీ నిత్యాన్నదాన సత్రం ధర్మకర్తగా నర్సింహ

యాదగిరిగుట్ట, ఏప్రిల్5 : అఖిల భారత పద్మశాలీ నిత్యాన్నదాన సత్రం ధర్మకర్తగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన అంకం నర్సింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని నిత్యాన్నదాన సత్రంలో శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర నాయకులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ సత్రం తరపున పద్మశాలి కులస్తులకు అన్ని విధాలా సహాయ సహకారాలను అందించేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్5 : అక్రమంగా రేషన్ బియ్యం రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ బి. నాగరాజు శుక్రవారం తెలిపారు. భువనగిరి మండలం మచ్చర్లబొట్టు తండాకు చెందిన గూగులోతు సాగర్ ఆత్మకూరు మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో లబ్ధిదారుల నుంచి 4 క్వింటాళ్ల బియ్యం కొనుగోలు చేశాడు. గురువారం అర్ధరాత్రి ఆటోలో తరలిస్తుండగా పోలీస్‌ల తనిఖీలో పట్టుబడడంతో పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తాటి చెట్టు మీది నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

రామన్నపేట, ఏప్రిల్5 : మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన కూనూరు పాండు శుక్రవారం తాటిచెట్టు ఎక్కుగా కాలు జారి కింద పడ్డాడు. తీవ్ర గాయాలైన అతన్ని చుట్టు పక్కల వారు గమనించి రామన్నపేట ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. పాండును కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పులి భిక్షంతోపాటు ఆ సంఘం నాయకులు పరామర్శించారు. కల్లుగీత కార్మికులకు ప్రమాదాల నివారణకు సేఫ్టీ మోకులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధితులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు శ్రీనివాస్, బాలరాజు, మల్లయ్య, సైదులు, రవితేజ ఉన్నారు.

పాండును పరామర్శిస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

శర్బనాపురంలో ఉర్సులో

శర్బనాపురం ఉర్సులో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు రూరల్, ఏప్రిల్5 : మండలంలోని శర్బనాపురంలో జిందేషామాదర్ బాబా ఉర్సును నిర్వహించగా శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. పీరీలకు దట్టీలు కట్టి మొక్కు చెల్లించుకున్నారు.

అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, మాజీ సర్పంచ్ సీత శ్రీహరి, నాయకులు సిరిగిరి సారయ్య, వట్టెపు సత్యనారాయణ భక్తులు పాల్గొన్నారు.

చుక్క నీరు పడని బోరును చూపిస్తున్న రైతు మహేందర్‌రెడ్డి

ఎండిపోయిన పశుగ్రాసంతో రైతు మహేందర్‌రెడ్డి

పచ్చిగడ్డికీ నీళ్లు కరువాయె..

ఎనిమిది బోర్లు వేసిన రైతు మహేందర్‌రెడ్డి

పాడి రైతుకు తప్పని ఇబ్బందులు

రాజాపేట, ఏప్రిల్ 5 : మూగ జీవాల కోసం సాగు చేసిన పశుగ్రాసం కండ్ల ముందే ఎండి పోతుండడంతో రైతు దిక్కుతోచని స్థితిలో నీటి కోసం జల్లెడ పట్టాడు. ఏకంగా ఎనిమిది బోర్లు వేసినా చుక్కనీరు పడలేదు. దాంతో రైతు తీవ్రంగా నష్టపోవడంతో పశువులకు మేత దొరికే పరిస్థితి లేకుండా పోయింది. రాజాపేట మండలంలోని కొత్త జాల గ్రామానికి చెందిన రైతు దాసరి మహేందర్‌రెడ్డి తనకు ఉన్న మూడెకరాల భూమిలో ఉన్న ఒక్క బోరుతో పశుగ్రాసం సాగు చేసి పాడి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. తీవ్ర వర్షబావ పరిస్థితులతో చెరువులు, కుంటలు ఎండి పోవడంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయి. ఉన్న ఒక్క బోరు పూర్తిగా ఎండి పోయింది. దాంతో మూగ జీవాల కోసం వేసిన పశుగ్రాసం ఎండి పోతుండడంతో తండ్లాడిపోయాడు.

నీటి కోసం రూ. 3.50 లక్షలు వెచ్చించి తన భూమిలో అన్ని వైపులా ఎనిమిది బోర్లు వేశాడు. ఒక్కొక్క బోరు 500 నుంచి 600 ఫీట్లు వేసినా నీటి జాడ కనిపించ లేదు. లక్షల రూపాయలు పోసి బోర్లు వేసినా నీళ్లు రాక పోవడం, మరో వైపు పశుగ్రాసం పూర్తిగా ఎండి పోవడంతో రైతు కన్నీరుమున్నీరవుతున్నాడు. తనకు ఉన్న 20 మూగ జీవాలను అమ్ముకునే పరిస్థితి నెలకొందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

వెయ్యి ఫీట్లు బోరు వేసినా దుమ్మే

- 'బోరు'మంటున్న పామాయిల్ రైతు

రాజాపేట : పామాయిల్ తోటలో వేస్తున్న బోరు

రాజాపేట, ఏప్రిల్ 5 : రాజాపేట మండలంలోని కొత్తజాల గ్రామానికి చెందిన రైతు ఠాకూర్ ధర్మేందర్‌సింగ్ పుట్టెగూడెం పరిధిలో తనకు ఉన్న మూడెకరాల్లో పామాయిల్ పంట సాగు చేశాడు. ఉన్న ఒక్క బోరుతో గతేడాది పామాయిల్ తోటకు సమృద్ధిగా నిరందించాడు. ఈ సారే నీటి కష్టాలు మొదలయ్యాయి. కండ్ల ముందే ఎండుతున్న తోటను కాపాడునేందుకు రెండు బోర్లు వేశాడు. ఒక్కో దానిలో వెయ్యి ఫీట్లు వేసినా చుక్క నీరు పడలేదు.

నీటి కోసం లక్షల రూపాయలు వెచ్చించి భగీరథ ప్రయత్నం చేసినా నిరాశే మిగిలిందని రైతు వాపోయాడు.